W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-9-2025





05

## బసప్ప క్యాంపులో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

బూర్గంపాడు మండలం సారపాక బసప్ప క్యాంపు నందు ఎనిమిదవ సంవత్సరం దసరా ఉత్సవాలు సందర్భంగా నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలు పేర్చి గౌరమ్మకు పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలకు లైబద్ధంగా నృత్యం చేశారు

# జాతరకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకూడదు

## కోటమైసమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





05

దసరా రోజు నుంచి ఐదు రోజులపాటు వైభవంగా జరగనున్న కోట మైసమ్మ జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలోని ఉసిరికా యలపల్లి కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణం లోనీ ఫంక్షన్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో ఆదివారం ఏర్పాటు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడారు. ఈ జాతర ను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలవకుండా చూడాల ని సూచించారు.



02

## సీతారామ ప్రాజెక్ట్ నీటిని బూర్గంపాడుకు మళ్లించాలి

సీతారామ ప్రాజెక్టు నీటిని బూర్గంపాడు మండలంకు తరలించాలని, తద్వారా మండలం మొత్తం సస్యశ్యామలమవుతుందని బూర్గంపాడు మండలానికి చెందిన రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. పెదవాగు ద్వారా నీటిని మళ్లిస్తే రామాపురం, ముసల మడుగు, సారపాక, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో సుమారు 2 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని రైతులు పేర్కొన్నారు.



04

## బాబోయ్ డ్రైనేజీల కంపు..

### చెత్త కుళ్ళి దుర్వాసన... పడకేసిన పారిశుధ్యం

కొత్తగూడెం పట్టణ పరిధిలోని అదేవిధంగా చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో ఉన్న డ్రైనేజీలు గబ్బుకు నిలయాలుగా మారాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన సిల్ట్ ను తీసే నాధుడే కరువయ్యాడు. కొందరు వ్యాపారులు డ్రైనేజీలను చెత్తకుండీలుగా మారుస్తున్నారు. అందులో ఉన్న చెత్త ఎండకు ఎండి వానకు తడిసి కుళ్ళి కంపు కొడుతుంది. వ్యాధుల సీజన్ మొదలు కావడం వల్ల ప్రజలు తమ ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీటిని బూర్గంపాడుకు మళ్లించాలి

## రైతుల వినతి.. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు



మణుగూరు, మహా: సీతారామ ప్రాజెక్టు నీటిని బూర్గంపాడు మండలం కు తరలించాలని, తద్వారా మండలం మొత్తం సస్యశ్యామలమవుతుందని బూర్గంపాడు మండలానికి చెందిన రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మణుగూరులోని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. పెదవాగు ద్వారా నీటిని మళ్లిస్తే రామాపురం, ముసలమడుగు, సారపాక, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో సుమారు 2 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని రైతులు పేర్కొన్నారు. వర్షాధారంపై ఆధారపడకుండా రెండు పంటలు పండించుకునే అవకాశం కలుగుతుందని రైతులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీతారామ ప్రాజెక్ట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ లతో టెలిఫోన్‌లో మాట్లాడి సంబంధిత పనులు తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సందర్భంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డ) మాట్లాడుతూ, రైతుల సమస్యపై వెంటనే స్పందించి, అధికారులను చర్యలు ప్రారంభించేలా ఆదేశించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సాగునీటి చర్య వల్ల బూర్గంపాడు రైతుల గుండెల్లో చిరస్థాయిగా పాయం వెంకటేశ్వర్లు నిలుస్తారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గాదే వెంకటేశ్వర్ రెడ్డి, ఎడమ కంటి రోషి రెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, గల్లా సైదేశ్వరరావు, మదమంచి మాధవరావు, తంగళ్ళ ముత్తయ్య, పాయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సత్తుపల్లి, మహా: 40 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్నారు.ఎవరు ఎక్కడ ఉంటున్నారో ఎవరికీ తెలియదు. ఎవరు ఏం చేస్తున్నారో తెలియదు. వీరందరూ సత్తుపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన వారే వీరందరూ కలవాలని భావించారు. అనుకున్నదే తడవుగా పాఠశాల నుంచి 1985 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు సంబంధించిన వారి వివరాలను తీసుకున్నారు. ఒకరి ద్వారా ఒకరి సెల్ ఫోన్ నెంబర్లు సేకరించుకున్నారు. నేడు సత్తుపల్లి బాలికోన్నత పాఠశాలలో వీరందరూ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది వరకు కలుసుకొని తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి పనులను ఉపాధ్యాయులను తలచుకొని భాగోద్వేగానికి గురయ్యారు . మరో మూడు నెలల్లో మళ్లీ కలుసుకొని తమ బ్యాచ్ లో వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి సైతం తమ వంతు తోడ్పాటు అందించాలని ఆత్మీయ సమ్మేళనంలో నిర్ణయించుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న వారిలో ఎర్రబోలు పద్మజా, సుధా,స్వరూప రాణి, బజ్జురి పద్మ పేర్కొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ముదిగొండ సెప్టెంబర్ 21 మహా: ఎన్టీఆర్ జిల్లా మల్కాపురం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం ఆంధ్ర సరిహద్దు పెద్దమండవ వద్ద సిఐ మురళి పర్యవేక్షణలో పోలీసులు పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. సీఐ వడ్డేపల్లి మురళి మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని ఉక్కు పాదం మోపి అణచివేస్తామని హెచ్చరించారు.గంధసిరి, పెద్దమండవ మున్నేరులపై పోలీసుల నిఘా ఉందని,అంతరాష్ట్ర చెక్పోస్టును ఏర్పాటు చేసి ప్రతిక్షణం పర్యవేక్షణ చేస్తున్నామని సీఐ చెప్పారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ముదిగొండ, మహా: మండలపరిధిలో న్యూలక్ష్మీపురం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బేగం అనే బాధితురాలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు రూ 25 వేల విలువైన చెక్కు మంజూరు చేయగా,ఆ చెక్కును గ్రామంలోనే బాధితురాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం, నాయకులు కొట్టే శ్రీరాములు,సయ్యద్ నాగుల్ మీరా,మహమ్మద్ జాఫర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు

సత్తుపల్లి, మహా: పట్టణ పరిధిలోని శ్రీ చైతన్య విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పలు రకాల పూలను సేకరించి బతుకమ్మను అలంకరించి పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలకు అద్దం పట్టేలా చిన్న,పెద్ద తేడా లేకుండా నవరాత్రులు ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణకి తలమానికమని అభివర్ణించారు.



## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి



మణుగూరు, మహా : స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమాన్ని ప్రారంభించిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన నాయకుడని అన్నారు. మంత్రి పదవిలో చేరినా, తెలంగాణ కోసం ఆ పదవినే త్యజించిన త్యాగధనుడని, బాపూజీ చివరి దశలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి నరసింహారావు, సిరిపురం కోటేశ్వరరావు, ఎర్రం రత్నాకర్, తాటి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు, కొరివి బసవయ్య, వెన్నం సత్యనారాయణ, పోలూరి కృష్ణయ్య ,కూచనా మల్లేష్, గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఆమంచి ప్రసాద్, దాసరి అనిల్ కుమార్, పద్మశాలి కుల బంధువులు

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసి సంఘాల ప్రదర్శన, ర్యాలీ..
- అంబేద్కర్ విగ్రహానికి వినతి..

**మణుగూరు, మహా :** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి సంఘాలు, ఉద్యోగులు, మహిళలు ఆదివారం పెద్ద ఎత్తున ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా సాగిన ఈ ర్యాలీలో లంబాడి హటావో- ఆదివాసి బచావో అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన సంఘ నాయకులు కొమరం లక్ష్మణరావు, సోలం హరిశంకర్ లు మాట్లాడుతూ, లంబాడీలు వలస వచ్చి ఆదివాసీల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కొల్లగొడుతున్నారన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తప్పక తొలగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘ నాయకుడు సింగ రవి మాట్లాడుతూ, 1956లో ఆంధ్రప్రదేశ్‌లో సుగాలీలను 108 జీవో ప్రకారం చట్టబద్ధత లేకుండా ఎస్టీ జాబితాలో చేర్చారు. ఇప్పుడు అదే జీవో ఆధారంగా లంబాడీలను సమర్థించుకోవడం అవివేకమన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలను, నాయకులను ఎవరు బెదిరించినా మేము ఊరుకునేదిలేదని హెచ్చరించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాబురావు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేసు వేశారని గుర్తు చేశారు. వారికి మద్దతుగా నే మణుగూరులో ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఈ నెల 28న భద్రాచలంలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో ఆదివాసులు హాజరై తమ బలాన్ని చాటాలని ఆదివాసి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చలో భద్రాచలం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు ఈ కార్యక్రమంలో భద్రాద్రి






జిల్లా కార్యదర్శి వాగు బోయిన శ్రీను, మహిళ కార్యదర్శి చింతం చంద్రకళ, సోలం సుమలత, మణుగూరు డివిజన్ ఉపాధ్యక్షులు సోలం వెంకటరమణ, ఆదివాసీ నాయకులు పాయం నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భట్టి పర్యటన జయప్రదం చేయాలి

**ముదిగొండ, మహా:** మధిర శాసనసభ్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సోమవారం మండలంలో పర్యటించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,గిడ్డింగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.మండల పరిధిలో వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది.ఈసమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.యడవల్లి,మాదాపురం, ముదిగొండ గ్రామాలలో భట్టి విక్రమార్క పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు వారు చెప్పారు.అభివృద్ధి కార్యక్రమాలకు పాల్గొనేందుకు ముదిగొండ హాజరవుతున్న భట్టికు ఘనస్వాగతం పలికేందుకు పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,నాయకులు బుల్లెట్ బాబు,గుడిపూడి బుచ్చిరామయ్య, పసుపులేటి దేవేంద్రం, మల్లెల అజయ్, భూక్య ధర్మ, పల్లపాటి కృష్ణ,మట్టా బాబురామిరెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులు తొలగింపు: ఎస్సై

**చింతకాని,మహా:** చింతకాని మండల లోని చిన్న మండవ మరియు తదితర గ్రామాలలో ఉన్న ఇసుక అక్రమ రవాణా అరికట్టుటకు ఇసుక ర్యాంపులను తొలగించినట్లు ఎస్సై తెలియజేశారు. గతంలో పోలీసు మరియు రెవెన్యూ వారు ఇసుక రవాణాకు ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంపులను తొలగించారు. చింతకాని మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారి పైన చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని తెలిపారు.



# సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరంలో రోగుల నిరీక్షణ

- సమయపాలన పాటించని డాక్టర్లు
- తిండి తిప్పలు లేకుండా ఆకలితో విలవిల
- అసౌకర్యం కలుగకుండా చూడాలి
- గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సూచన



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి వ్యాధిగ్రస్తులు భారీగా తరలివచ్చారు. క్యాంపుకు వచ్చిన వారికి సరైన సౌకర్యాలు కల్పించలేదని కొందరు గుర్తింపు సంఘం నాయకులు వాపోయారు. అయితే శిబిరానికి కార్డియాలజి, న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో యురాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ లు ఉదయాన్నే రావాల్సి ఉండగా మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా రాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అనేకమంది ఉదయం 6 గంటలకు తమ పేర్లు ముందుగా నమోదు చెసుకొని వచ్చిన కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు ఇతర ప్రాంతాల షుమారు 300 మంది రోగులు తిండి తిప్పలు లేక ఆకలితో అల్లాడిపోయారు. వారి వెంట వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత నెల 10వ తేదీన కూడా స్పెషలిస్ట్ డాక్టర్లు ఇదే విధంగా 12 గంటలకు రావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి యాజమాన్యం ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం తగదని, రాబోయే ఈ క్యాంపుల్లో రోగులు ఎక్కువ సంఖ్యలో ఉంటారని పరీక్షలకు ఎక్కువ సమయం పడుతున్న దృష్ట్యా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని వారికి సదుపాయాలు అమ్మకూర్చాలని బయటినుండి వచ్చే డాక్టర్ లు ఉదయం 8 గంటలకే వచ్చే విదంగా చూడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)సింగరేణి యాజమాన్యానికి సూచించింది.

# బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయాలని ఆడపడుచులకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న సూచించారు. ఆదివారం చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆశీస్సులతో తొమ్మిది రోజులపాటు నియోజకవర్గంలోని 5 మండలాల్లో జరగబోయే బతుకమ్మ వేడుకలకు జిల్లా నుండి ఎమ్మెల్యేలు హాజరవుతారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వంలో అమలవుతున్న ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలో మహిళల కోసం బతుకమ్మ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు మంత్రి పొంగులేటి అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. 22వ తేదీ పాల్వంచ రూరల్ ఏరియాలో జరిగే సంబరాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, 23వ తేదీన పాల్వంచ పట్టణంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, 24, 25 వ తేదీన లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగే వేడుకలో



ఎమ్మెల్యే కోరం కనకయ్య, 26వ తేదీన చుంచుపల్లి మండలంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఆదివారం సుజాతనగర్ మండలంలో జరిగే మొదటిరోజు బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరవుతరానికి ఆమె తెలిపారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పొందే మహిళా మణులతో పాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల గ్రామ, అనుబంధ సంఘాల మహిళా నేతలు కార్యకర్తలు అత్యధికంగా హాజరై ఈ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేలా చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా నాయకులు హైమావతి, కొల్లు పద్మ, రమాదేవి, సంధ్య, రాజ్యలక్ష్మి, భవాని, అరుణ, రంగమ్మ, వెంకటరమణ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు:కలెక్టర్ జితేష్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించ నుండటంతో జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

# ట్రాక్టర్ బోల్తా

- డ్రైవర్ మృతి అక్రమంగా ఇసుక తరలింపు...
- భయంతో అతివేగంతో వాహనాలు
- తనీఖీలు లేకపోవటంతో మైనర్లే..డ్రైవర్లు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 మహా :** ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం' ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బుద్ధారం పంచాయతీ శివారు లో అదివారం తెల్లవారు జామున ఇసుక ట్రాక్టర్ బోల్తాపడింది. దీంతో డ్రైవర్ మృతి చెందాడు... సూర్యాపేట జిల్లా లోని అనంతగిరి మండలం లోని కొత్తగూడెం గ్రామానికి చెందిన వస్త్రం నాయక్ (17) ఇసుక లోడు తో వస్తున్న ట్రాక్టర్ ను బుద్ధారం మూల మలుపు వద్ద అతివేగంగా వస్తుండటంతో అదుపు తప్పి బోల్తా కొట్టింది ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి అక్కడిక్కడ మృతి చెందాడు...కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు. మండలం లోని బుద్ధారం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి తదితర గ్రామాలలో ఇసుకాసురులు యదే శ్చగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ను స్థానికులు లేదా వివిధ శాఖల అధికారులు ఎక్కడ పట్టుకుంటారోనని భయంతో తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారుల ముందుగానే పట్టపగలే ఇసుక ను తరలిస్తున్న పట్టించుకోకపోవటంతో చివరకు మైనర్లు కూడ ట్రాక్టర్లు డ్రైవర్లుగా మారుతున్నారు. ఇసుక మాఫియా స్వార్ధం కోసం ఓ మైనర్ బలైయ్యాడు. అంతే కాకుండా గ్రామాలలోఇసుక ట్రాక్టర్లు డెక్కుల మోత తో అతి వేగంగా నడపుతుండుటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# బాబోయ్ డ్రైనేజీల కంపు..!



## చెత్త కుళ్ళి దుర్వాసన... పడకేసిన పారిశుధ్యం

- దోమలతో సతమతం
- పట్టించుకునే వారేరి..?

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం పట్టణ పరిధిలోని అదేవిధంగా చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో ఉన్న డ్రైనేజీలు గబ్బుకు నిలయాలుగా మారాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన సిల్ట్ ను తీసే నాధుడే కరువయ్యాడు. కొందరు వ్యాపారులు డ్రైనేజీలను చెత్తకుండీలుగా మారుస్తున్నారు. అందులో ఉన్న చెత్త ఎండకు ఎండి వానకు తడిసి కుళ్ళి కంపు కొడుతుంది. వ్యాధుల సీజన్ మొదలు కావడం వల్ల ప్రజలు తమ ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధ్వానంగా ఉన్న ఉన్న డ్రైనేజీలతో దోమలు తమ విశ్వరూపాన్ని చూపిస్తున్నాయి. దీంతో ప్రజలు కలవర పడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బాబు క్యాంప్ ఏరియా వరకు డ్రైనేజీ మరీ దారుణంగా కనిపిస్తుంది. కొన్ని మిగతా ప్రాంతాల్లో కూడా డ్రైనేజిలా పరిస్థితి ఇదే మాదిరిగా ఉన్నట్లు సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని అధికారులు ఎవరూ కూడా శుభ్రత గురించి పట్టించుకో వడంలేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కార్లు, ట్రాక్టర్లు, లారీ తదితర భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ మెకానిక్లకు ఆదాయ భరోసా లేకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని రోజువారీగా వచ్చే అరకొర ఆదాయం పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నైపుణ్యత పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణతోపాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకులద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా భీమా చెల్లించాలని, విధినిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల సహాయం అయించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని తెలిపారు. న్యాయమైన డిమాండ్ల పరిస్కారం కోసం దశలవారీ ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గెడ్డాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, యూనియన్ నాయకులు గౌస్, అంజిరెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం శోభాయ మానంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు, యువ తులు ఉత్సాహంగా నిర్వహిం చారు. రంగురంగుల పూలతో ముస్తాబైన బతుకమ్మలను ఆడపిల్లలు, గృహిణులు, చిన్నారులు ఆనందోత్సా హాలతో ఆడుతూ పాడుతూ బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చిందులు వేశారు. తొలి రోజు బతుకమ్మ వేడుకల సందర్భంగా మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై పూల దుకాణాలు వెలిసాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్లు పూల దుకాణాలతో కళకళలాడాయి. గులాబీ, గన్నేరు, చామంతి, మల్లె, కనకాంబర, బంతి పువ్వులతో వరుసగా నిలిచిన దుకాణాల వద్ద మహిళలు, యువతల రద్దీ ఎక్కువైంది. బతుకమ్మ కోసం అవసరమైన పూలను కొనే క్రమంలో కొనుగోలుదారులు ఉత్సాహంగా కనిపించారు. ఒక్కేసి.. పువ్వేసి చందమామా.. అంటూ పల్లెగీతాల సవ్వడి మధ్య బతుకమ్మ చుట్టూ మహిళలు, బాలికలు, చిన్నారులు సంతోషంగా చిందులేశారు. పాటల రాగాలు, పూల పరిమళాలతో పండుగ వాతావరణం మరింత రసభరితంగా మారింది. పట్టణంలోనే మేదరబస్తీ సుందరయ్య నగర్ అశోక్ నగర్ పూజారి నగర్ ముత్యాలమ్మ నగర్ పీవీ కాలనీ బాంబే కాలనీ లతోపాటు తదితర ప్రాంతాల్లో మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆటలు ఆడారు.



# జాతరకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకూడదు

- కోటమైసమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, మహా:** దసరా రోజు నుంచి ఐదు రోజులపాటు వైభవంగా జరగనున్న కోట మైసమ్మ జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలోనీ ఫంక్షన్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో ఆదివారం ఏర్పాటు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడారు. ఈ జాతర ను అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ క్యాంపు లతోపాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలోనే దసరా సందర్భంగా అతిపెద్ద జాతరగా పిలవబడి శక్తి స్వరూపినిగా కో లవబడుతున్న కోట మైసమ్మ తల్లి నీ దర్శించుకునేందుకు వచ్చే వేలాదిమంది భక్తులకు దర్శన సౌకర్యం కూడా సుమాయాసంగా కలిగే విధంగా దేవాదాయ శాఖ అధికారులు రూపొందించాలని చెప్పారు. వాహన పూజలు కూడా ఈ జాతరలో ప్రత్యేకతను సంతరించుకుంటాయి కాబట్టి వాటికి పూజలు జరిపించేందుకు పూజారులను అందుబాటులో ఉంచాలని సూచించారు.

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ....**

సమీక్ష సమావేశం అనంతరం ఇదే వేదికలో వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో వరమని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.



## ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కోట మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సై గోపి, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఆర్ ఐ శుభకామేశ్వరి దేవి, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, నరేందర్, ఎక్సైంజ్ ఎస్సై వసంత, దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు, పగడాల మోహన్ కృష్ణ, సాయి, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, బానోతు రామ్మూర్తి, బానోతు దేవుల నాయక్, అడ్డగోడ ఐలయ్య, ధారావత్ వినోద్ ,మేదరి టోనీ, భీముడు, హీరాలాల్, బద్రు, సంతోష్, మత్రు నాయక్, బోడ రవి, వీరభద్రం, గుర్రం కిట్టు, మేదరి రాజా, భూక్య శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు తనిఖీలు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు కఠినతరం చేశారు. మణుగూరు అర్బన్ పార్క్ సమీపంలోని ప్రధాన రహదారిపై సీఐ నాగబాబు, ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్టీ పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల వాహనాలను ఒక్కొక్కటిగా ఆపి తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించారు. ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసులు ఈ సందర్భంగా తెలిపారు.

## శివ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శ్రీలక్ష్మి



**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పాపకొల్లు గ్రామంలో వెలసియున్న కాకతీయుల కాలంనాటి పురాతన శ్రీ ఉమా సోనుమలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన ప్రత్యేక అభిషేక, శివ పూజా కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. గ్రామ శివ భక్తులతో కలసి భక్తిశ్రద్ధలతోటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆలయ చరిత్ర, అభివృద్ధి గురించి సీఐ భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఒకపక్క కఠినమైన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోపక్క తన దైవ భక్తిని చాటిన సిఐ శ్రీలక్ష్మిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఆశ్చర్యంగా చూస్తున్న జనం

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలో ఆదివారం ఒక మేక ఐదు మేక పిల్లలకు జన్మనిచ్చింది. కూసుమంచి గ్రామానికి చెందిన ఎర్రబోయిన నాగేశ్వరరావు యాదవ్ మేకల కాపరిగా ఉన్నారు. ఆయన పెంచుకుంటున్న మేక ఆదివారం ఐదు పిల్లలను పెట్టింది. అందులో ఒక మేకపిల్ల చనిపోగా, నాలుగు మేకపిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. అందులో మూడు మగపిల్లలలు, రెండు ఆడ పిల్లలు ఉండగా మగ పిల్ల చనిపోయింది. దీంతో స్థానికులు ఆ మేకపిల్లలను చూసేందుకు వెళ్తున్నారు. ఆశ్చర్యంగా చూస్తున్నారు. కష్టపడి కాచినందుకు మేక నాకు ఇచ్చిన దసరా గిఫ్ట్ అని మేక యజమాని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## నాభిశిల ప్రతిష్ట మహోత్సవం

**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని చింతలతండా గ్రామంలో నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం గ్రామస్తులు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలలో గ్రామ స్తులందరూ ఐక్యంగా భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని పెద్దలు యువకులు కలసి గ్రామం చుట్టూ పొలి తిరుగుతూ, జాగరణ చేశారు. తెల్లవారుజాము నుంచే గ్రామంలో వేద పండితులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలోని అన్ని కుటుంబాల వారు చిన్న, పెద్ద తేడా లేకుండా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు బాగా పండాలని, పశు సంపద పెరగాలని, గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని గ్రామ దేవత సీతాలమ్మ తల్లిని వేడుకున్నారు.





## బసప్ప క్యాంపులో ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం సారపాక బసప్ప క్యాంపు నందు ఎనిమిదవ సంవత్సరం దసరా ఉత్సవాలు సందర్భంగా నేడు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలు పేర్చి గౌరమ్మకు పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలకు లైబద్ధంగా నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలందరూ పాల్గొన్నారు. శాంతి, రాజేశ్వరి, సాహితీ, దేవి, నాగలక్ష్మి, రాజి, రేణుక, లకుమాదేవి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు బసప్ప క్యాంపు నందు దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగునున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



**బతుకమ్మ సంబరాలను పర్యవేక్షించిన సిఐ అశోక్ రెడ్డి. అశ్వాపురం. మహా. మొండికుంటలో జరుగుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను పర్యవే క్షించిన సిఐ అశోక్ రెడ్డి. ఈ నేపథ్యం లో మహిళా మణులందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్ష లు తెలియజేసిన సీఐ...**



# ఆడబిడ్డల వేడుకపై అంతులేని నిర్లక్ష్యం

**టేకులపల్లి - మహా :** రాష్ట్రం లోని మహిళల గొప్ప పండుగకు అంతులేని నిర్లక్ష్య ధోరణిలో అధికారులు ఉన్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా బతుకమ్మకు ఏర్పాట్లు అంగరంగ వైభవంగా చేసి మహిళను సంతోషంగా ఈ బతుకమ్మ పండుగను నిర్వహించుకునేలా చేసేవారు అని మహిళలు ఆరోపిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం మహిళలకు ఆవకాయ గింజంత కూడా బతుకమ్మ ఏర్పాటు చేయలేదని మహిళల ఆరోపించారు.రామాలయ ప్రాంగణంలోని ఇరుకుగా అసౌకర్యంగా ఉన్న ప్రదేశంలో అసంతృప్తితో మహిళలు బతుకమ్మ పండగ నిర్వహించారు. ఎంగిలిపువ్వ బతుకమ్మలో మహిళ ముఖంలో కనపడని ఉత్సాహం, ఆడబిడ్డల నిరాశపర్చిన అధికారులు బాధతో ఎంగిలిపువ్వ బతుకమ్మను మహిళలు నిర్వహించుకున్నారు. నిధులు లేక బతుకమ్మ ఏర్పాట్లు చేయలేదా.? దీనివల్ల ఏర్పాట్లు చేయలేదు దీనికి మండల ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేదా.? బతుకమ్మ అంటే అధికారులకు అవసరం లేదా అనే ప్రశ్నలు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లు అధికారులకు ఇష్టం లేదా. తెలంగాణ బతుకమ్మ అంటే తెలంగాణ రాష్ట్రానికి ఒక పేరు తెచ్చిన పండుగ, ఇలాంటి పండుగకు ఏర్పాట్లు చేయడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకని మహిళలు ప్రశ్నిస్తున్నారు.? ప్రజా పాలనలో బతుకమ్మ ఏర్పాట్లకు భంగం ఏర్పడింది అని అని మహిళల ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే సొంత ఇలాఖలో మండల కేంద్రంలో బతుకమ్మ ఏర్పాట్లు నోచుకోలేదని దీనిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టరా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు.

# పాస్టర్ ఏసుబాబుకు ఘన సన్మానం



**కూసుమంచి, సెప్టెంబరు 21, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని సిఎస్ఐ ఇమ్మానియేలు చర్చి పాస్టర్ రెవరెండ్,నక్క ఏసుబాబుకు ఆదివారం సంఘస్తులు ఘన సన్మానం చేశారు.ఈ చర్చిలో గత 16 నెలల పాటు సేవలందించి వైరా మండలం గోవిందపురం చర్చికి బదిలీ కావడంతో ఏసుబాబు,కరుణకమలాకర్ దంపతులకు సన్మానం చేశారు.వారికి శాలువాలు కప్పి,నూతన వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ ఏసుబాబు కూసుమంచి పాస్ట్రేట్ కు చేసిన సువార్త పరిచర్య గురించి, చర్చి అభివృద్ధి కి,చేసిన సేవలు,చర్చి నిర్మాణం ఆయన చేసిన కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘపె ద్దలు,పాస్ట్రేట్ కోశాధికారి సరిత,సంఘస్తులు,అరు ణ,కృపా,గోపాల్,మార్టిన్,కళ్యాణి,అబ్రహం,జాన్ కుమారి,ఉషా, బాను,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 మహా:** బీజేపీలో వివిధ గ్రామాల నుంచి ఆదివారం పార్టీలో చేరారు. మండలం లోని మంగ్రాజుపల్లి లో గడ్డం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పార్టీ జెండాను కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, భూలక్ష్మి, కాశయ్య, వేణుబాబు, మూడు రమేష్, క్రాంతి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన డబ్బాలు.. దర్జాగా వ్యాపారం!

రోడ్డు పక్కన డబ్బాలు.. దర్జాగా వ్యాపారం!

- బాబు క్యాంప్ ప్రాంతాల్లో కబ్జాలు
- డ్రైనేజీలపై బడ్డీ దుకాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంప్ ప్రాంతాల్లో భూకబ్జాల పర్వం ఎక్కువైంది. ముఖ్యంగా డ్రైనేజీలపై చిన్న చిన్న బడ్డీ దుకాణాలను ఏర్పాటు చేస్తూ వాటిని కొందరు అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్న దారుణ పరిస్థితి నెలకొంది. బడ్డీ దుకాణాల వల్ల డ్రైనేజీలు శుభ్రం చేయాలన్న ఇబ్బందికరంగా మారింది. జిల్లా పరిషత్ ఉద్యోగులు ఉండే క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని ఇటీవల కూల్చివేశారు. గృహాలను కూల్చిన అనంతరం వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసినప్పటికీ కొందరు కబ్జాదారులు ఫెన్సింగ్ ముందే చిన్న చిన్న రేకుల డబ్బా దుకాణాలను ఏర్పాటు చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ దుకాణాలను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లేని కారణంగానే జిల్లా పరిషత్ ఖాళీ స్థలాల ముందు బడ్డీ దుకాణాలు పెట్టి వ్యాపారం చేయడం పరిపాటిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుకాణాల వల్ల ప్రజలకు వాహనదారులకు సైతం ఇబ్బందికరంగా మారిందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీలపై ఏర్పాటుచేసిన రేకుల బడ్డీ దుకాణాలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీలను ఆక్రమిస్తే ఎలా అంటూ సామాజిక కార్యకర్త బానోత్ హరినాయక్ ప్రశ్నించారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు వెంటనే వాటిని ఆక్రమించి నిర్మాణాల చేయడం సహించరా నిదన్నారు. భూకబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలాల ముందు హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

# బతుకమ్మ పండుగకు ముమ్మర ఏర్పాట్లు



**కూసుమంచి, మహా:** కూసు మంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో ఆదివారం పంచా యతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో దసరా ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నా రు. గ్రామంలో ప్రతి ఏడాది బతుకమ్మ, దేవి నవరాత్రుల సంబురాలను ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు, యువత బతుకమ్మ ఉత్సవాలను, భక్తులు నవ రాత్రులు పాటు కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామంలోని చెరువు వద్ద బతుకమ్మలను, దుర్గమ్మ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను డోజర్ల సహాయంతో శుభం చేశారు. భక్తులు, మహిళలు చెరువులోకి దిగేందుకు గాను ప్రత్యేకంగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. అలాగే చెరువుకట్టకు ఇరువైపుల శుభ్రం చేయించారు. చెరువు కట్టకు వీధి లైట్లు వేశారు. శ్మశాన వాటిక వద్ద జేసీబీతో చెత్తను, పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, గుండమాల పుల్లయ్య, పంచాయతీ సిబ్బంది బాలబోయిన గోపి, వెంకన్న, రమేష్ హాజరైయ్యారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం తేవాలి



**కారేపల్లి, మహా :** దేశాభివృద్ధిలో కీలక రంగమైన వ్యవసాయ రంగంలోని కార్మికులకు సమగ్ర చట్టం లేక నష్టపోతున్నారని వారికి చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్షకార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. వైరా డివిజన్ నూతన కమిటీ ని శనివారం కారేపల్లిలో జరిగిన మహాసభలలో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కఅష్ణ, కొండబయిన నాగేశ్వరరావు లతో పాటు మరో 23 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. దీనికి సంబంధించి మహాసభ వివరాలను ఆదివారం వారు వివరించారు. వ్యవసాయ రంగంలో అధునిక పరికరాలు వినియోగంతో కూలీలకు పని తగ్గిపోయిందన్నారు. పేదలకు పనులు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉపాధీ హామీ పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నంలో నిధులు కేటాయింపు తగ్గిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వానికి పెద్దల లాభాలపై ఉన్న ప్రేమ, పేదల జీవితాలకు ఆధారమైన ఉపాధీ కల్పనపై లేదన్నారు. పేదల పోడు సాగుపై పారెస్టు నిర్భాందాలతో పాటు చేతికి వచ్చిన పంటల ధ్వంసానికి దిగటం విచారకరమన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పల్లెల్లో మొదలైన పూల పండుగ వేడుకలు







**జూలూరుపాడు, సెప్టెంబర్ 21, (మహా):** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే పూల పండుగ వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా పల్లెల్లో ఘనంగా ప్రారంభమయ్యింది. పిల్లలు, పెద్దలు తీరోక్క పూల తోటి బతుకమ్మలు పేర్చి గ్రామాలలోని భక్తిశ్రద్ధల తోటి బతుకమ్మ ఆటపాట లలో తేలి ఆడుతున్నారు. ముఖ్యంగా జూలూరు పాడు, పడమట నర్సా పురం ఆళ్ళ శ్రీనివాసరా వు ఇంటివద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవ ప్రత్యేక వేదికలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతోపాటు, చూపరు లను ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలలో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని సాంప్రదాయ ఆటపాటలతో తమ భక్తిని చాటారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్దలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదు.. అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపం. బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ పండుగ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తుంది. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయి, తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ పండుగ. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## అంబరాన్నింటిన బతుకమ్మ సంబురాలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 మహా :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబురాలను నేలకొండపల్లి మండల కేంద్రం లోని గ్రామాల్లో ఆడపడుచులు ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వు ల తో బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో ఆడిపాడి బతుకమ్మ పండుగనుఘనంగా జరుపుకున్నారు. రంగు రంగు పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలు పేర్చి, పిల్లలు, పెద్దలు బతుకమ్మ ఆట ఆడి పాడారు. గునుగు, చామంతి, బంతి, గుమ్మడి, తంగేడు తదితర తొమ్మిది రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి మధ్యలో పసుపుతో గౌరమ్మను చేసి ప్రతిష్ఠించారు ఆటపాటలతో హెరీరెత్తించారు. వెళ్లిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా' అంటూ ఆడపడుచులు బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## సిపిఎం నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి



**బోనకల్ మహా:** అభివృద్ధి, సంక్షేమమే ప్రాధాన్యంగా పనిచేస్తున్న భట్టి ని విమర్శించడం సమంజసం కాదు ప్రజాస్వామ్య యుతంగా, బాధ్యతయుతంగా, పక్షపాతం లేకుండా పనిచేస్తున్న నేత భట్టి విక్రమార్క.ఉచిత బస్సు, ఉచిత కరెంటు, వంట గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారా....?మీరు పాదయాత్ర మొదలుపెట్టిన లక్ష్మీపురం, గోవిందాపురం, గ్రామాల అభివృద్ధి, సుమారు 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రోడ్లు మొదలైనవి మీకు కనబడలేదా...? పదియేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు, పేదల సమస్యలు గుర్తుకురాని మీకు ఇపుడు మీరు భట్టి ఇంటిని ముట్టడిస్తామంటూ మాట్లాడడం భావ్యమావిజ్ఞులైన నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో మీకు సమాధానం చెబుతారు. గౌరవ భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తు, అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తుంటే, వారిని విమర్శించటం మీకు తగదు అని మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ అన్నారు

## ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రమేష్



**మధిర మహా :** ప్రకృతిని ఆరాధిస్తూ.. పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ పండుగ మాత్రమే. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతి,సంప్రదాయాల్లోనే అత్యంత విశిష్టమైనది.తెలంగాణ సంస్కృతికి చిహ్నం, అస్తిత్వానికి ప్రతిరూపం మన బతుకమ్మ.ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ.ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుంది.

## మండలప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**చింతకాని సెప్టెంబర్ 21:**





మండల ప్రజలకు ఆడపడుచులకు చింతకాని ఎస్ ఐ వీరేందర్ ఎంగిలిపూల బతుకమ్మ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో దేవిశరనవరాత్రోత్సవాలు నిర్వహించుకోవాలని, ఉత్సవాల నిర్వహణ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మైక్ పర్మిషన్ తీసుకోవాలని, డీజేలకు అనుమతి లేదని,ఉత్సవాల నిర్వహణ సమయంలో అసభ్యంగా ప్రవర్తించిన వారిపట్ల కఠినచర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.మండపాల వద్ద అసభ్యకరమైన పాటలు నృత్యాలు చెయ్యరాదని నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని నిబంధనలను పాటించాలని, డీజేలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని ఆయన పునరుద్ఘాటించారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**కామేపల్లి,సెప్టెంబర్,21- మహా:** రేకుల కింద పరదాలు కట్టుకొని నివసిస్తున్న అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం మండలం లోని జాస్తి పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. పలువురి ఇండ్ల వద్దకు వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారు.జాస్తి పల్లి గ్రామంలో బీసీ వడ్డెర కులానికి చెందిన దేవండ్ల అయోధ్య రాయల మంగయ్య కుటుంబాలు పిల్లాపాపలతో పూర్తిగా ఇల్లు లేకుండా రేకుల కింద పట్టాలు కప్పుకొని జీవిస్తున్నారని అలాంటివారు వానొస్తే తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు, అలాంటివారు గ్రామంలో ఇంకా ఉన్నారని తెలిపారు. వారికి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండో విడత, మూడో విడత లలో ఇల్లు ఇస్తామని చెప్పారని కానీ అర్హులైన తమకు ఇల్లు ఇవ్వటం లేదని బాధితులు తమ దృష్టికి తీసుకు వచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు ఉన్న ఆ పార్టీకి చెందిన వారికే ఇల్లు ఇస్తున్నారని విమర్శించారు.

## విలేకరికి పరామర్శ...ఆర్థికసాయం

**బూర్గంపహాడ్, మహా:**



బూర్గంపాడు మండల నమస్తే తెలంగాణ విలేకరి మందపాటి వెంకటరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ కాగితపు వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా తోటి విలేకరులతో కలిసి పరామర్శించారు. అసలే కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ఈ రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మరింత కుంగ తీసింది. అనంతరం వెంకటరెడ్డి కుటుంబానికి జిల్లాలోని కొత్తగూడెం, అశ్వరావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గంలోని ఆయన మండల నమస్తే తెలంగాణ విలేకరుల నుంచి కొంత మొత్తం(రూ. 15వేలు ) సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వీరు నాయక్, బండారి మహేష్ పాల్గొన్నారు

## గౌరవ్ ఓబీ కంపెనీలో స్థానికులకే ఉపాధి కల్పించాలి

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మల్లెపల్లి ఓసి గనిలో ఆఫ్ లోడింగ్ పనులు నిర్వహించే గౌరవ్ ఓబీ కంపెనీ పనుల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలి కార్యాలయంలో నాయకురాలు ఎండీ షబానా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ మాట్లాడుతూ.. స్థానికుల భూములు తీసుకుని ఏర్పాటైన సింగరేణి ఓబీ కంపెనీలలో పక్క రాష్ట్రాల నుంచి వందలాదిమందిని పనులకు తీసుకువచ్చి స్థానిక యువతకు అవకాశాలు ఇవ్వకుండా ఓబీ కంపెనీలు నిరాకరిస్తున్నారని మండిపడ్డారు.